




జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం పెట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నగరంలోని దర్గామిట్ట రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీ హర్ష మాట్లాడారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం అమలైనప్పుడు విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేవారని గుర్తు చేశారు. మూడేళ్ల నుంచి జూనియర్ కళాశాలల్లో చదువు కునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే మిడ్ డే మీల్స్‌ను అమలు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర,ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్ , ఇందుకూరుపేట మండల కార్యదర్శి ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు రేవతి,సుమన్, విష్ణు, శివ,అఖిలాష్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గ్రామ ప్రజల 'చైతన్యం'..!

◆మౌలిక సదుపాయాల కోసం అర్జీలు
◆గతం కన్నా భిన్నంగా గ్రామ సభలు
◆కేరళ తరహా సాధ్యమేనా

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కేరళ తరహా విధానం అంటూ ప్రారంభించిన గ్రామ సభల్లో ప్రజల చైతన్యం కన్పించింది. గతంలో పంచాయతీ గదుల్లో కూర్చొని పనుల కోసం సంతకాలు చేసేవారు. అటు తరువాత తూతూ మంత్రంగా గ్రామ సభలు నిర్వహించేవారు. తొలిసారిగా శుక్రవారం జిల్లా వ్యాపితంగా నిర్వహించిన సభలు విజయవంత మయ్యాయి. ప్రతి గ్రామంలోనూ 50 నుంచి 100 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. తమకు వ్యక్తి గత పనులతోపాటు, గ్రామంలో మౌళిక సదుపాయాల కోసం పెద్ద ఎత్తున ప్రజలు ముందుకొచ్చారు. నిధులతో కూడుకున్నా పనులు అయినప్పటికీ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం ఏదైనా చేస్తుందనే ఆశతో ప్రజలు చూస్తున్నారు. కేరళ అమలు జరుగుతోన్న పంచాయతీ వ్యవస్థలా ఇక్కడ చక్కపెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు ఏలాంటి ఫలితాలు ఇస్తాయో చూడాలి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం గ్రామ సభలు ఏర్పాటు చేసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని 770 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎంఎల్ఎలు, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హాజరైన సభలకు మంచి స్పందన వచ్చింది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వరరావు, కలెక్టర్ ఒ. ఆనంద్ గ్రామ సభలకు హాజరయ్యారు. గతంలో కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ నిధులతో గ్రామల్లో కొంత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల ఆ నిధులను దారి మళ్లించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ నిధులను గ్రామాలకు ఇవ్వాలనే ప్రతిపాదనలు సాగుతున్నాయి. ఇవి వస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. గతంలో ఉపాధి హామీ పనుల గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు కూర్చొని తమ కు కావాల్సిన పనులకు సంతకాలు చేసుకు నేవారు. ఉపాధి హామీ పనులు జరిగే సమయం లోనూ గ్రామ సభలు నిర్వహిం చాల్సి ఉండేది. గతంలో ఇవి అమలు కాలేదు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న గ్రామ సభల నిర్వహణలో ప్రజల్లో చైతన్యం కనిపించింది. తమకు ఏం కావాలి, తమ గ్రామాలకు ఏం కావాల్లో అర్జీల రూపంలో అదికారులు,ప్రజా ప్రతినిధులకు అందజేశారు. అక్కడే ఉండే గ్రామ సెక్రటరీలు యాప్‌ల్లో పొందుపరిచారు. ఇవి నేరుగా మంత్రి పవన్ చూసేలా తయారు చేశారు. నిధులు , ఎంత వరకు అమలు జరుగుతాయో చూడాలి....



తోటపల్లి గూడూరు మండలంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు (ఫైల్)

మౌలిక సదుపాయాలకు పెద్దపీట..!

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభల్లో మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేశారు. ప్రతి వ్యక్తీ తన వ్యక్తిగత టాయ్‌లెట్స్, మంచినీరు, గ్యాస్, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణం వంటి కోసం అర్జీలు స్వీకరించారు. గ్రామానికి అవసరమైె డ్రెయినేజీ, తాగునీటి ట్యాంక్‌లు, రోడ్లు, ఇతర భవనాల కోసం ప్రజలు గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మౌలిక సదు పాయాల కోసం పెద్ద ఎత్తున నిధులు ఇస్తామని చెబుతోంది. విడుదల చేస్తామని ప్రకటించింది. ఉపాధి పనులు పక్కాగా నిర్వహిస్తామని, గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తామని ఎన్‌డిఎ నేతలు చెబుతున్నారు. కేరళలో ప్రజలు తమ గ్రామానికి కావాల్సిన అవసరాలు సభలు ఏర్పాటు చేసుకొని అక్కడ నిర్ణయం ప్రకారం చేస్తారు. అదే తరహా పాలనకు ఇక్కడ శ్రీకారం చుడుతున్నామని ప్రభుత్వం చెబుతున్నా అది ఎంత మేరకు విజయవంతం అవుతుందో చూడాలి.



ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

పరిశ్రమల్లో కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణరక్షణకు భద్రతకు ఏర్పాట్లు చేపట్టాలంటూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. శనివారం నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక కారిడార్ కార్యదర్శి గోగుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివి ప్రసాద్ మాట్లాడారు. పరిశ్రమల్లో ప్రమాదాల స్థాయి పెరిగిందని, గడిచిన మూడు రోజుల కిందట అనకా పల్లి జిల్లాలోని అచ్యుతాపురం సెజ్‌లో అగ్నిప్రమాదం జరిగి 17 మంది కార్మికులు మృత్యువాత పడ్డారన్నారు. పరిశ్రమలను తనిఖీ చేసి ప్రమాదాలను నివారించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో, ఉండటం వల్ల ఇంతటి దారుణమైన ఘటనకు పరోక్షంగా బాధ్యులైయ్యార న్నారు. ఈ ఘటన కేవలం యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇంతటి దారుణం జరిగిందని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలను సందర్శించి కార్మికుల రక్షణ యాజమాన్యాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2500 వరకు పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఆక్వా, ఫార్మా, ఫామాయిలు ఫ్యాక్టరీస్ లలో ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయన్నారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నగర, రూరల్ కార్యదర్శి జి. నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు కె. పెంచల నరసయ్య, అల్లాడి గోపాల్, కొండ ప్రసాద్, మురళి, కిష్టయ్య ఉన్నారు.

బాబు.. దుర్మార్గపు ఆలోచనలొద్దు..

మాజీ మంత్రి కాకాణి ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైసిపి నేతల పట్ల దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా జైలు నుంచి విడుదలైన మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్వాగతం పలికి ఆయన మీడియాతో మాట్లాడారు..మాచర్ల నియోజకవర్గంలో 4 సార్లు తిరుగులేని విజయాన్ని సాధించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు బనాయించి జైలుకు పంపించారన్నారు. రామకృష్ణారెడ్డికి హై కోర్టు బెయిల్ మంజూరు చేసిందని, మళ్లీ . చంద్రబాబు, దొంగ కేసులు బనాయించి, తిరిగి జైలుకు పంపించే దుర్మార్గపు ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చింది, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తారని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తారని చూస్తుంటే ,రాష్ట్రంలో కక్ష సాధింపులు, విధ్వంసాలకు శ్రీకారం చుట్టారన్నారు. .చంద్రబాబు, తెలుగుదేశం నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారని విమర్శించారు. వైసిపిలో కరుడుగట్టిన జగన్మోహన్ రెడ్డి సైనికులుగా పనిచేస్తున్నారని, జైళ్లు, కేసులు పేరిట మమ్మల్ని ఎవరూ భయపెట్టలేరన్నారు..రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. రేపు అనేది ఉందని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు.విధ్వంస పాలనకు వంత పాడేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అధికారులు చంద్రబాబుకు కూలీలుగా పనిచేసి, వైసిపి నాయకులను, శ్రేణులను ఇబ్బంది పెడితే, ఎవరినీ విడిచిపెట్టేది ఉండదన్నారు. చంద్రబాబు అధికారం కోల్పోతే, ఆయన కొడుకుతో సహా హైదరాబాద్ కు వెళ్లిపోతారన్నారు. చంద్రబాబు ఆదేశాల కంటే ఉద్యోగ ధర్మం ముఖ్యమని గుర్తించాలన్నారు. ..100రోజుల చంద్రబాబు పరిపాలన ఒక నియంతలా, ప్రజలు భీదరించుకునే విధంగా ఉందన్నారు. .కేసులకు, జైళ్లకు భయపడే వ్యక్తులం కాదని, . ఎదుర్కొనే ధైర్యం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాకిచ్చారన్నారు. చంద్రబాబు ఇదే విధంగా నియంతలా ప్రవర్తిస్తే, కడుపుమండి ప్రజలు రోడ్డెక్కిన రోజు, మీ పరిపాలన కూడా ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు. .100 రోజుల చంద్రబాబు దుర్మార్గపు పరిపాలనను చూసిన ప్రజలు చంద్రబ ాబుకు ఎందుకు ఓటు వేశామా! అని ఆవేదన చెందుతున్నారన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

త్రిసభ్య కమిటీ నివేదికను బహిర్గతం చేయాలి

హెచ్ఎం సస్పెన్షన్ అన్యాయం : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :గత నెల 26న భక్తవత్సలనగర్ ప్రాంతంలోని నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న కెఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి పాఠశాల భవనం సన్‌సైడ్ బండ కూలి దుర్మరణం చెందాడు. అయితే ఈ ఘటనపై విచారణ చేసిన త్రిసభ్య కమిటీ రూపొందించిన 26 పేజీల నివేదికను బహిర్గతం చేయాలని యూటిఎఫ్ నగర కమిటీ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనకు ఇంజనీరింగ్ శాఖను బాధ్యులుగా గుర్తించకుండా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ మున్సిపల్ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్‌ను బాధ్యుడిగా పేర్కొనడం దారుణమన్నారు. త్రిసభ్య కమిటీ అందజేసిన నివేదికలో సారాంశం ఏమిటో తెలియసేయాలన్నారు. ఆ రిపోర్ట్ ను తక్షణం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అన్ని పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్త చేయాలని, ఉపాధ్యాయుల కొరతను పరిశీలించి సరియైన విచారణ జరిపి పిల్లల ప్రాణాలను కాపాడ ఎటకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విధుల నుంచి తొలగించిన ప్రధానోపాధ్యాయులు విజయ్ ప్రకాష్ పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోనికి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి'కి అభినందనలు

నెల్లూరు సిటీ : ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి పలువురు అభినందనలు తెలిపారు. వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలోని పలు విభాగాలకు రాష్ట్ర బాధ్యులను నియమించారు. ఈ మేరకు వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో ఆయనకు జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మల్లి కార్జునపురం పంచాయతీ మజరా గ్రా మమైన మాచర్లవారి పాలెం గణపతినగర్ లో నివాసముంటున్న గోడ వి జయమ్మకు డేమియన్ ఫౌండేషన్ శనివారం ఉచితంగా చిల్లర దుకాణానికి రూ. 45 వేలను సాయం ఆమెకు అందజేశారు, ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లు గా జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచల య్య, సహా అధికారి ఎస్.కె ఖాజావ లి, ప్రాజెక్టు మేనేజర్ సతీష్ తదిత రులు పాల్గొన్నారు. వారు చిల్లర దుకాణకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వరిగొండ ప్రాథ మిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధి కారిణి డాక్టర్ రాధిక మా ట్లాడుతూ, లెప్రసీ కారణంగా బాధప డుతున్న,గోడా విజయమ్మకు ఫౌండే షన్ వారు చిల్లర దుకాణకు సాయం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రసాద్ ఆ చారి, ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



చిల్లర దుకాణాన్ని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ పెంచలయ్య

ఆటో దగ్ధం

ప్రజాశక్తి-గుడ్లూరు : రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని పూలు లోడుతో వస్తున్న ట్రక్ ఆటో ఢీకొట్టడంతో ఆటో పూర్తిగా దగ్ధమైన సంఘటన మండలంలోని తెట్టు - మోచర్ల మధ్యన జాతీయ రహదారి పైన శనివారం వేకువ జామున జరిగింది. ఈ ప్రమాదాన్ని గమనించిన హైవే మొబైల్ పోలీసులు ఆటోలో చిక్కుకున్న డ్రైవర్‌ను బయటకు లాగి 108 అంబులెన్స్ ద్వారా కావాలి ప్రభుత్వ వైద్యాలకి తరలించారు. కాలిపోయినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత అంబులెన్స్ సేవలు

నెల్లూరు :నగర ప్రజలు అత్యవసర సమయంలో వినియోగించుకునేందుకు ఉచితంగా అంబులెన్స్ సర్వీసులను సంస్కార ట్రస్టు చైర్మన్ చేవురు వెంకటస్వామి అధ్వర్యంలో అందు బాటులోకి తీసుకురావడం అభినందనీయమని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శనివారం సంస్కార్ ట్రస్ట్‌కు సంబంధించిన అంబులెన్స్‌లను లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో 5 కిమీ లోపల అనారోగ్య సమయంలో వారిని అత్యవసరంగా ఆసుపత్రికి చేర్చాలన్నా, ఎవరైనా మతి చెందినప్పుడు వారి మతదేహాలను ఇంటికి చేర్చేందుకు సంస్కార ట్రస్ట్ ను అంబులెన్స్ లను వినియోగించుకోవచ్చునన్నారు. తమ ట్రస్ట్ సేవల కోసం 8309507598 ను సంప్రదించాలన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, బిజెపి నేతలు మొగరాల సురేష్, విజయ్, సంస్కార ట్రస్ట్ , కార్యదర్శి పెళ్లూరు ధనయ్య, యనమల కష్ణ, బ్రహ్మయ్య, జి. శ్రీనివాసులు ఉన్నారు.

అన్న క్యాంటీన్లకు రూ. 50 వేలు వితరణ

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపుమేరకు సీనియర్ నేత బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్ అన్న క్యాంటీన్లకు సంబంధించిరూ. 50వేలను వితరణగా అందజేశారు. శనివారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో రూ.50 వేల చెక్కును కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అందజేశారు. బుర్రా వెంకటేశ్వర్లు మాట్లాడారు. మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య పాల్గొన్నారు.



జైలు నుంచి 'పిన్నెల్లి 'విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు.. జూన్ 26న ఈవిఎంలను ధ్వంసం చేసిన కేసులో గుంటూరు కోర్టు ఆయనకు జైలు శిక్ష విధించింది. అక్కడ నుంచి నెల్లూరు సెంటర్ జైలుకు తరలించారు. రెండు నెలల పాటు జైలు జీవితం గడిపారు. శుక్రవారం ఆయనకు రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. నరసారావుపేట పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకోడానికి పెద్ద ఎత్తున కోర్టు వద్దకు వచ్చారు. శుక్రవారం ఆయన విడుదల కాలేదు. శనివారం ఉదయం 10.15 నిముషాలకు జైలు అధికారులను ఆయనను విడుదల చేశారు. జైలు నుంచి రాగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎదురెళ్లి స్వాగతం పలికి, ఆలింగనం చేసుకున్నారు. మరో మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్ స్వాగతం పలికి తన కారులో తీసుకెళ్లారు. జైలు నుంచి వచ్చిన ఆయన నేరుగా వెళ్లి అనిల్‌కుమార్ కారు ఎక్కి వెళ్లిపోయారు. చెన్నయ్ వెళ్లి అక్కడ నుంచి బెంగుళూరు వెళ్లారని సమాచారం.



జైలు నుంచి బయటకు వస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

శనివారం నరసారావుపేట పోలీసులు ఎవరూ జైలు వద్ద కనిపించలేదు. తొలుత ఆయనను మరో కేసులో అరెస్ట్ చేస్తారని భావించారు. మళ్లీ పోలీసులు మనస్సు మార్చుకున్నట్లు సమాచారం.

జగనన్న కాలనీ నిర్మాణాల్లో అవినీతి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :జగనన్న కాలనీల్లో రూ. కోట్ల అవినీతి జరిగిందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. శనివారం జరిగిన కందుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు సభ్యులు సమస్యలను విన్నవించగా వాటి పరిష్కారాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలో భారీ దోపిడీ జరిగిందని విమర్శించారు. కందుకూరు మండలంలో 15 లేఅవుట్లు వేయగా భూమి కొనుగోళ్ల, చదును చేయడం వంటి పనుల కోసం దాదాపు రూ. 8 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మొత్తం 506 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తే కేవలం 54 ఇళ్లుకట్టారని తెలిపారు. మొత్తంగా 11 కోట్లు ఖర్చు చేస్తే పది శాతం కూడా ఇళ్ళు నిర్మించలేదనన్నారు. ఈ క్రాప్ విధానంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్య, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటేశ్వరరావు,తహాశీల్దార్ ఇక్బాల్, డిఎల్ పిఓ కష్ణమోహన్, సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు: ఉలవపాడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఎంపిడిఒ విజయ అధ్యక్షతన జరిగింది. మండల స్థాయి అధికారులు అందరూ తమ తమ శాఖలకు సంబంధించి నివేదికలను సభా ముఖంగా వివరించారు. మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, మన్నేటికోట గ్రామ సర్పంచి పులివర్తి. బసవ నాయుడు, బద్దిపూడి, సర్పంచ్ అనిల్ రెడ్డి లు విద్యశాఖ, విద్య, వైద్యం,ఆర్టీసీ, హౌసింగ్ పై సభ్యులు పలు సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఎంపిపి మస్తానమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ లావణ్య ఉన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నెల్లూరు :జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ శాఖ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని దర్గామిట్టలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అదనపు డిహెచ్ఎంఒ డాక్టరు ఖాదర్‌వలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ప్రతి ఏడాది సుమారు 50 పైగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహి స్తుందని ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా తమ వ్యక్తిత్వాన్ని తాము మెరుగు పరుచుకోవడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 18 టీముల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సమగ్ర శిక్ష ఏఎమ్ఓ సుధీర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్ణారెడ్డి, ఎన్జీసీ కోఆర్డినేటర్ భక్తవత్సల బాబు నాయుడు, న్యాయ నిర్ణేతలుగా జీవ శాస్త్ర ఉపాధ్యాయులు హరిబాబు, విజయ ప్రసూన ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు

కొండాయపాళెం నగర పాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎ ఆర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతం పచ్చదనంతో నింఢి, చల్లటి వాతావరణం నడుమ ఉండాలంటూ ట్రస్టు సభ్యులు మొక్కలను నాటారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన సి జిఎస్‌టి (ఆడిట్)రాష్ట్ర కమిషనర్ ఆనందకుమార్ మాట్లాడారు. అసిస్టెంట్ కమిషనర్, డాక్టర్ ఉషా కిరణ్ రాయ్, నారాయణ డెంటల్ కళాశాల హెచ్వోడి కన్నన్ ,ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్. ఎ ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి కపావతి,కోశాధికారి గడ్డం హనుక్,సభ్యులు మురళీమోహన్ రాజు, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఉన్నారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

నెల్లూరు సిటీ :బుజ బుజ నెల్లూరులోని శేషు స్కూల్లో ముందస్తు కష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు గోపికమ్మలుగా, కష్ణులుగా తమ తమ వేషధారణలతో అందమైన నత్యాలతో అందరిని అలరించారు ఉట్టి మహోత్సవం కోలాహలంగా జరిగింది, కరస్పాండెంట్ శేషు మాట్లాడారు.

ఒవెల్ మోడ్రన్ పాఠశాలలో.. :నెల్లూరులోని 11వ డివిజన్ సరస్వతి నగర్‌లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ ,హై స్కూల్ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సి.ఎం. డి ఆర్ వేణు, సిఇఒ ప్రమీల, ఈ.డి బాలు,జి.ఎం .మహదేవ్, డి.జి.ఎం శ్రీనివాస్ పాల్గొన్నాఉ. ప్రిన్సిపల్ ప్రభాకర్ శర్మ మాట్లాడారు. ఎ.జి.ఎం .సునీల్, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎం. రమాదేవి ఉన్నారు.

తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తు క ష్ణాష్టమి సంబరాలు ఘనంగా నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా మాట్లాడుతూ పాఠశాలలో క ష్ణాష్టమి సంబరాలు నిర్వహించేందు కు సహకరించిన విద్యార్థుల తల్లిదం డ్రులకు, పాఠశాల యాజమాన్య క మిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కష్ణాష్టమి పండుగ యొ క్క విశిష్టతను వివరించారు.ఉపాధ్యాయురాలు కె. వసంత లక్ష్మి తన పెళ్లి రోజు సం దర్భాన్ని పురస్కరించుకొని విద్యా ర్థులకు శుభదిన్ భోజన్ కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులకు రిఫ్రెష్ మెంట్ మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు. పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చై ర్మన్ వి. గిరిజ కుమారి ఉన్నారు.



నెల్లూరులో..

ఉలవపాడు: : ఉలవపాడులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి వెంకట శేషమ్మ మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ భూములను పరిరక్షించండి..!

తోటపల్లిగూడూరు :అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ భూములను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు నాయకులు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణలను వ్యతిరేకిస్తూ మండలంలోని నరుకూరులో శనివారం ఆందోళన కార్యక్రమం జరిగింది. వెంకయ్య, రాజా మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీలపై దాడులకు తెగబడుతోందని విమర్శిం చారు. వక్ఫ్ చట్ట సవరణలను వ్యతిరేకిస్తూ వక్ఫ్ ఆస్తుల రక్షణకు అవాజ్ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిర్వహిస్తున్నట్లు వెంకయ్య, రాజా తెలిపారు. అవాజ్ నాయకులు ఎస్.కె మస్తాన్, ఆటో యూనియన్ కమిటీ సభ్యులు దయాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

'జిఎస్‌టి' విధానంతో మెరుగైన ఫలితాలు

నెల్లూరు : భారత ప్రభుత్వం ఒకే దేశం - ఒకే మార్కెట్ - ఒకే పన్ను విధానం పేరుతో అమలుచేస్తున్న గూడ్స్ అండ్ సేల్స్ ట్యాక్స్ (జిఎస్‌టి)తో పన్ను చెల్లింపు విధానంతో మెరుగైన సత్ఫలితాలు అందిపుచ్చు కుంటున్నట్లు సెంట్రల్ జిఎస్‌టి ఏ.పి. కమిషనర్ (ఆడిటింగ్ వింగ్) పి.ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జిఎస్‌టి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి ఏడేళ్లయిన సందర్భంగా సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై శనివారం నగరంలోని ఓ హోటల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నెల్లూరు బ్రాంచి సంయుక్తంగా నిర్వహించిన సెమినార్‌లో ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఒకేవిధమైన గూడ్స్ సేల్స్ ట్యాక్స్ (జిఎస్‌టి) విధానాన్ని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. చర్చావేదికలో ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.ఉషాకిరణ్, చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సిహెచ్ యువ రాజేష్, డైరెక్టర్ కె గురుబ్రహ్మం, దాసా లక్ష్మీ నారాయణ, ఆడిట్ సర్కిల్ సూపరింటెండెంట్లు మల్లెల శ్రీనివాసరావు, ఎన్.జైనేంద్ర కుమార్, ఇన్స్‌పెక్టర్లు, ఆడిటర్లు, వ్యాపారులు ఉన్నారు.



సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులు

'ప్రకాశం' ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రశంసలు

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ నుంచి వచ్చిన క్యాడెట్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా, క్రమశిక్షణలోనూ అగ్రగామిగా ఉన్నారు సుబేదార్ పుష్పరాజ్ ప్రశంసించారు. శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి కాడెట్లు బి సర్టిఫికేట్ లను ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య , 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి అధికారులైన సుబేదార్ మేజర్ పుష్పరాజ్, హవల్దార్ కిమ్ బహదూర్ థాపా సర్టిఫికేట్లు అందజేశారు. "34 ఆంధ్రా బెటాలి యన్‌లో ప్రగతి, క్రమశిక్షణ చూపిన ఏకైక కాలేజీ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అన్నారు. ప్రకా శం ఇంజినీరింగ్ కాలేజీ 185 (ఎ) మొత్తం 25 మంది క్యాడెట్లు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన బి సర్టిఫికేట్ పరీక్షలో పాల్గొన్నారు. ఎన్.సి.సి క్యాడెట్ల విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్.సి.సి ప్రారంభం చేసినప్పటి నుంచి ప్రతి ఏడాది ఎన్.సి.సి క్యాడెట్ల ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు.

ఆరు దుకాణాల్లో చోరీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు బజార్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి ఆరు దుకాణాల తాళాలు పగలగొట్టి చోరీ యత్నాలు జరిగాయని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. చిల్లర దుకాణం2, హార్డ్వేర్ దుకాణం, హార్డ్వేర్ దుకాణంకు సంబంధించిన గూడెం, పాల డెయిరీ దుకాణం, టీ కూల్ డ్రింక్స్ దుకాణాలను తాళాలు పగులకొట్టి దుకాణాల్లో ఉన్న చిల్లర డబ్బులను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బోగోలు బజారు సెంటర్‌లో ఇబ్రహీంపేట చినబజార్ సెంటర్‌లో అమర్చిన సిసి కెమెరాలు ఉన్నప్పటికీ అవి పని చేయడం లేదని దుకాణదారులు తెలిపారు. బోగోలు బజార్ గేట్ అవుతల పడమర వైపు ఉన్న దుకాణాలను కొన్ని రోజుల ముందు అదేవిధంగా దొంగలు తాళాలను పగలకొట్టారని, అప్పుడు దుకాణదారులు సిసి కెమెరాలు పనిచేయడం లేదని అధికారులకు సూచించిన వాటిపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో బోగోలు మండలంలో ఎక్కువగా చోరీలు జరుగుతున్నాయని, దుకాణదారులు, గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బోగోలు బజార్ సెంటర్, ఇబ్రహీంపేట చినబజార్‌లో ఉన్న కెమెరాలు వెంటనే వాడుకులో ఉంచే విధంగా చూడాలని దుకాణదారులు కోరుతున్నారు.

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలను శనివారం మండలం, మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. దేపూరు గ్రామంలోని శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమంలో 34వ ఆరాధన మహోత్సవాలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలైన ఉత్సవాలు స్వామి వారికి అభిషేకం, అనంతరం పూల అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం శంకరనగరం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రాత్రి అన్నప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ నిర్వాహకులు కొల్ల ఆదిశేషయ్యనాయుడు, నాయుడు పెంచలయ్య, దొడ్ల సుమన్, గ్రామ సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కర్నం వెంకటసుబ్బయ్య, తూమాటి శేషయ్యనాయుడు, తిరుపతినాయుడు, కమిటి సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వాసిలి గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం కాలనీల వద్దనున్న వెంకయ్యస్వామి ఆశ్రమం వద్ద ఆరాధన మహెూత్సవాలను నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు.



కావలిలో...

పలుచోట్ల ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-కావలి


కావలి రూరల్ మండలం గౌరవరం ఆర్.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు గోపికలుగా, గోప బాలకులుగా వేషధారణలతో అలరించారు. పూజ, ఉట్టి కొట్టడం, కొలాటం, కృష్ణ భజన, భగవద్గీత పఠనం, విష్ణు సహస్రనామపారాయణం, తదితర కార్యాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి రామిరెడ్డి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పామూరు రోడ్డులోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు బాలకృష్ణుడు గోపికల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా సందడి చేశారు. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రీకష్ణ పరమాత్మ మానవాళికి అందించిన గీతా సారాంశం అనుసరించి ప్రజలు నడుచుకుంటే మానవజాతి సన్మార్గంలో నడుస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, స్కూల్ డీన్ ఎం రామారావు, ప్రిన్సిపాల్స్ పి.మల్లికార్జున, ఎస్‌కె నజీర్, కె.సునీత, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని యాదవవీధిలోని కృష్ణమందిరం వద్ద కృష్ణాష్టమిని పురస్కరించుకుని సోమవారం వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, 3 గంటలకు ఉట్టి మహోత్సవం, రాత్రి 7 గంటలకు కుంకుమ పూజ, ప్రసాద వినియోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి-1 అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకురాలు షకీలా ఆధ్వర్యంలో కేంద్రంలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులను చిన్నికృష్ణుడు, రాధా, గోపికలుగా అందంగా అలంకరించారు. అనంతరం పండుగ విశిష్టత గురించి చిన్నారులకు వివరించారు. కార్యక్రమంలో ఆయావిజయ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు గోపికలు, సత్యభామ, రాధాకృష్ణులు వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు తమ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అల్లూరు

మండలం ఇందుపూరులోని సన్యాసయ్య స్వామి గుడిలో ఈశ్వరునికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. స్వామి వారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం జరిగిన గ్రామోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇందుకూరు టిడిపి నాయకులు హరికృష్ణ రాజేంద్ర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలం పరిధిలోని నార్త్ మోపూర్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో నార్త్ మోపూరు టిడిపి కార్యకర్తలు నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

సిఐ గిరిబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

సిఐ గిరిబాబుకు ఉదయగిరి కావ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం కార్యాలయంలో సిఐ గిరిబాబును వారు సన్మానించి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా 3సంవత్సరాల నుండి ఎలాంటి వివాదాలు లేకుండా ఇంత మంచి పేరు తెచ్చుకొని మంత్రి నారాయణ జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి షేక్ సికిందర్ ఆధ్వరంలో సిఐను సన్మానించి శుభాకాంక్షలు తెలిపామని తెలిపారు. సిఐగా గిరిబాబు ఉదయగిరికి వచ్చినప్పటి నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఉదయగిరి స్టేషన్ చరిత్రలో గిరిబాబుకి దక్కుతుందన్నారు. పొట్టకూటికోసం దూర ప్రాంతం నుండి ఉదయగిరి వచ్చి వ్యవసాయ కూలి చనిపోతే సొంత డబ్బుతో అంబులెన్సు ఏర్పాటు చేసి శవంతోపాటు కుటుంబాన్ని వాళ్ళ ఊరికి పంపిన ఘనత సిఐకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో శీను, ఉస్మాన్, గని, మున్నా, జనార్ధన్, సంధాని, అలీ, బాబు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం ఆపాలని నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావుపల్లిలో ఓ వ్యక్తి వివాదాస్పద భూమిలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని, గతంలో ఫిర్యాదు చేసిన సమయంలో అధికారులు నోటీసులిచ్చి సరిపెట్టుకున్నారని, మళ్లీ నిర్మాణం కొనసాగుతూనే ఉందని అధికారులు అక్రమ నిర్మాణాన్ని ఆపాలంటూ టిడిపి సీనియర్ నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి అన్నారు. అధికారుల తీరుకు నిరసనగా శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద తన అనుచరులతో కలిసి నిరసన తెలుపుతూ ధర్నాకు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టేందుకు మున్సిపల్ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని, అయితే అనుమతులు తీసుకోలేదని, నిర్మాణాలు నిలుపుదల చేయాలని గత 10రోజుల క్రితం అధికారులను కోరగా నోటీసులిచ్చి సరిపెట్టుకున్నారన్నారు. అయితే నిర్మాణం మాత్రం జరుగుతూనే ఉందని, ఈ విషయాన్ని మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అక్రమ నిర్మాణదారుడిపై పోలీసు కేసు నమోదు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారని, అయితే అధికారులెవ్వరూ పట్టించుకోలేదన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రశ్నించేందుకు చూడగా ఏ అధికారి అందుబాటులో లేరని, ఒక్క ఎఇ అందుబాటులో ఉండడంతో కమిషనర్‌కు తెలిపారని, ఇలా అయితే మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు మరింత అధికమవుతాయన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చల్లా రవికుమార్ రెడ్డి దీక్ష చేస్తున్నారనే విషయం తెలుసుకున్న సిఐ గంగాధర్ ఆయనతో చర్చించి దీక్షను విరమింపజేశారు. మున్సిపల్ ఎఇ వరలక్ష్మి ఫిర్యాదుతో అక్రమ నిర్మాణంపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.



నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

సెల్ఫీ పాయింట్ వద్ద సందర్శన

ప్రజాశక్తి-కావలి

కావలిలో 100 అడుగుల జాతీయ జెండా, ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్‌ను శనివారం మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ ఐకాన్‌ను ఏర్పాటు చేసిన కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని అభినందించారు. దేశనాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోలు, మాజీ ఎంఎల్ఎల ఫొటోల గ్యాలరీ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కావలికి సేవలందించిన ఎంఎల్‌సిలు, మధురాంతకం మాధవరావు, బీద రవిచంద్ర, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఫొటో గ్యాలరీలో ఫొటోలు లేకపోవడం విచారకరమన్నారు. ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి వేసిన లే అవుట్‌లు కావలి, సూళ్లూరుపేట, రేణిగుంటలలో అనుమతులు ఉన్నాయా.. అక్రమాలు లేవా.. అని ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తే సహకరిస్తాం.. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే తగ్గేదెలా అని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న జనసేన నాయకులు

సమస్యలకు సత్వర పరిష్కారం

- ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- జనసేన నేత నూనె మల్లికార్జున్ యాదవ్

ప్రజాశక్తి-నెల్లూరు

క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జనసేన సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. దానిలో భాగంగా జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచన మేరకు శనివారం స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం కోసం జనవాణి కార్యక్రమం చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంచి మనసుకు ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజల వద్దకే పాలన సాగించడం అభినందనీయమన్నారు. పేదల సంక్షేమమే కూటమి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, శ్రీరామ్, క్రిష్ణారెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, కొట్టే వెంకటేశ్వర్లు, నందిని, భవాని సురేష్, హరిరెడ్డి, జమీర్, రాము, పవన్ జనసేన కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది

బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి-కావలి

కావలి విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 31న జరగబోతున్న "ఐసిఆర్ఎసిఇ - 2024" అంతర్జాతీయ సదస్సు" సందర్భంగా శనివారం బ్రోచర్‌ల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విద్యాధర కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్చార్జి డాక్టర్ లిఖిత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ ప్లేస్మెంట్ డైరెక్టర్, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ రంగాలలో సరికొత్త పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై ప్రముఖులు ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ "ఈ సదస్సు ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, ఈ సదస్సును ఉపయోగించుకోవాలని" పిలుపునిచ్చారు.

గంజాయి స్మగ్లర్ల వీరవిహారం

- గాయాలపాలైన డిఎస్‌పి, ఇద్దరు సిఐలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాను కేంద్రంగా చేసుకోని గంజాయి స్మగ్లర్లు తమ వ్యాపారాన్ని యదేచ్ఛగా సాగిస్తున్నారు. విశాఖ ప్రాంతం నుంచి జిల్లా మీదుగా చెన్నయ్‌కి రోడ్డు, రైల్వే మార్గంలో స్మగ్లర్లు భారీగా గంజాయిని తరలిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో భారీ స్థాయిలో గంజాయిని కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే స్పందించిన పోలీసు అధికారులు టోల్‌ప్లాజాల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వెంకటాచలం ప్రాంతంలో ఉన్న టోల్‌ప్లాజా ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ డిఎస్‌పి గట్టమనేని శ్రీనివాసరావు తన సిబ్బందితో భారీ స్థాయిలో గంజాయి తరలిస్తున్నట్లు అనుమానం వచ్చి ఓ కారును నిలిపే ప్రయత్నం చేశారు. వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్న విషయాన్ని గుర్తించి గంజాయి స్మగ్లర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా కారుతో గుద్దే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో రూరల్ డిఎస్‌పి గాయపడడంతో చికిత్సల నిమిత్తం బొల్లినేని వైద్యశాలకు తరలించారు. గంజాయి స్మగ్లర్ వెంకటాచలం టోల్‌ప్లాజా ప్రాంతం నుంచి మనుబోలు, గూడూరు వైపు తన వాహనాన్ని పరుగులు తీయించాడు. గూడూరు వద్ద కోట, వాకాడు, ప్రాంతాలకు చెందిన పోలీసులు భారీస్థాయిలో చేరుకోని వాహనాలను తనిఖీచేస్తున్న విషయాన్ని గుర్తించి, వాహనాన్ని తనిఖీ చేసేందుకు అడ్డువచ్చిన సిఐని గుద్దిన గంజాయి స్మగ్లర్ తన ప్రయాణ మార్గాన్ని మార్చివేశాడు. అక్కడ నుంచి పోదలకూరు, సంగం,ఆత్మకూరు, మర్రిపాడు ప్రాంతం వైపు ప్రయణించాడు. వెంకటాచలం, గూడూరు ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలనుంచి తప్పించుకొనే ప్రయత్నంలో వాహనంతో ఢీకొని గాయపరిచిన సమాచారం పోలీసులు ఉన్నతాధికారులకు తెలియజేసి వైర్‌లెస్ సందేశం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని అలెర్టు చేశారు. ఈ క్రమంలో మర్రిపాడు ప్రాంతంలో వాహన తనిఖీ చేస్తున్న ఆత్మకూరు సిఐ గంగాదర్ నుంచి తప్పించుకొనే ప్రయత్నంలో గంజాయి స్మగ్లర్ వాహనంతో గుద్దే ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో సిఐ స్వల్పంగా గాయపడ్డాడు. ఎట్టకేలకు సిఐ గంగాదర్ ఆధ్వర్యంలో సిబ్బంది గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు. ఈ కారులో భారీ స్థాయిలో గంజాయి ఉన్నట్లు తెలుస్తోంది.

చెరువులన్నింటికీ నీరందిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని కడనూతల, కోరుపల్లి గ్రామాల చెరువులకు నీరందిస్తామని కావలి శాసనసభ్యుడు కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మేకల సుజాత, ఎంపిడిఒ సుబ్బారావు, తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్ఐ బోజ్జ, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి శాసనసభ్యులు దగుమాటి క్రిష్ణారెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ బోగోలు మండలంలోని కడనూతల, కోవూరుపల్లి చెరువులు నీళ్లు అడుగంటి పోయాయని వాటికి సోమశిల ప్రాజెక్టు కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తామని, మండలంలో మంచినీటి సమస్యను తీర్చేందుకు తెలుగుదేశం హయాంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిధులతొ పైప్‌లైన్ వేశారని, వాటి పనులు 80శాతం పనులు పూర్తిచేసి ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వం ఆ పనులు పూర్తి చేయకుండా పక్కన పెట్టిందని, పనులను పూర్తి చేస్తామని మండలంలో కృష్ణపట్నం పోర్టు పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని రెండు పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఓపెనింగ్ చేస్తామని తెలిపారు. మండల అభివృద్ధికి సర్పంచులు, ఎంపిటిసిలు స్థానిక నాయకులతో కలసి పోవాలని స్థానిక నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, లేళ్లపల్లి సుధీర్, మాధవరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, విజయ్ యాదవ్, రఘురాం నాయుడు, బోగిరి ప్రభాకర్, వెంకటేశ్వర్లు రెడ్డి, పైడి హర్ష, సంజయ్, వ్యవసాయ అధికారి విజయలక్ష్మి, విద్యుత్ శాఖ అధికారి నాగూర్‌వల్లి, మండలంలోని అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

'పోషక అభియాన్'

ప్రజాశక్తి-సంగం : సంగంలోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సుమతి పోషక అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పు దినుసులు, కూరగాయల వల్ల కలిగే ప్రయోజనాలపై డైనింగ్ హాల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి పప్పు దినుసులు, కూరగాయలతో అంబేద్కర్, జాతీయ పక్షి నెమలి ఆకృతులను వేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నగదు సాయం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహ ఏర్పాటుకు వార్డువాసులు, వార్డు కౌన్సిలర్ వేణు అభ్యర్థనతో వినాయక విగ్రహం ఏర్పాటుకు తనవంతు నగదు సహకారం శనివారం నగదు అందజేశారు. అందజేసిన వారిలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల.చంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

ముస్లిముల అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కోవూరు : కేంద్ర ప్రభుత్వం ముస్లిముల అభివృద్ధిపై చిన్నచూపు చూస్తుందని, వక్ఫ్‌బోర్డు ఆస్తులపై అభద్రతా భావనతో వ్యవహరిస్తుందని కోవూరు ఆవాజ్ పట్టణ కమిటీ ఆరోపించింది. అనంతరం వారు మాట్లాడుతూ రంగనాథ్ మిశ్రా సిఫార్సులు, సచార్ కమిటీ నివేదికలు ముస్లిముల అభివృద్ధి కోసం చేసిన సూచనలు ఎందుకు అమలు చేయడం లేదో కేంద్రం చెప్పడం లేదన్నారు. వక్ఫ్‌ఆస్తులు, భూములపై వస్తున్న ఆదాయంలో ప్రథమ భాగం ముస్లిం మైనార్టీల కోసం ఖర్చుపెట్టినా ప్రభుత్వాలు ఇచ్చే ఎటువంటి సంక్షేమ పథకాల కోసం మరొకరిని దేహీ అనాల్సిన పరిస్థితి ఉండదన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముస్లిం మైనార్టీలపై అనేక పేర్లతో దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని దుయ్యబట్టారు. దర్గాలు, మసీదులు, పీర్ల సావడి తదితర వాటిపై వారసులకు నిర్వహణ కమిటీలకు ఎలాంటి హక్కు లేకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షణ చేయాల్సిన బాధ్యత కేంద్రానికి ఉందన్నారు. జిల్లాలో 1279 ఎకరాలు వక్ఫ్ భూములు ఉన్నాయన్నారు. వక్ఫ్‌చట్ట సవరణలు వ్యతిరేకిస్తూ, వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం ఆవాజ్ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 27 తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు గాంధీబొమ్మ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించ తలపెట్టినామని తెలిపారు. కావున ముస్లిం సోదర, సోదరీమణులు మరియు దర్గా, ఈద్గా, పీర్ల సావడి, మదరసా, మజీద్ కమిటీల వారందరూ ఈ ర్యాలీలో పాల్గొనిజయప్రదం చెయ్యాలని ఆవాజ్ కమిటీ కోరుతుందన్నారు.



మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ఎస్ఐగా జిలానీ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నూతన ఎస్ఐగా షేక్.జిలానీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ముత్యాలరావు విఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో జిలానీ బాధ్యతలను స్వీకరించారు. అందరి సహకారంతో ఆత్మకూరు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గతంలో ఆత్మకూరు సిఎస్ఐగా, వింజమూరు, బుచ్చిరెడ్డిపాళెంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన జిలానీ సాధారణ బదిలీల్లో భాగంగా ఆత్మకూరుకు వచ్చారు. అనంతరం డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్ రావులను మర్యాదపూర్వకంగా కలిశారు.



కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రాణరక్షణ కరువైపోయింది. క్రిష్ణపట్నం పోర్టులో, థర్మల్ విద్యుత్తు పవర్ స్టేషన్లలో, ఆక్వా పరిశ్రమ, ఆయిల్ పరిశ్రమల్లో, వింజమూరు మండలం చంద్రపడియా ప్రాంతంలోని పరిశ్రమల్లో ఏదోక ప్రాంతంలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం, మరి కొంతమంది అంగవికలులై పోవడం పరిపాటిగా మారిపోయింది. పరిశ్రమలను తనిఖీ చేయాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం కారణంగా చెప్పొచ్చు. కేవలం పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసే సమయంలో నామమాత్రంగా పరిశ్రమలను తనిఖీ చేస్తున్నారే తప్ప మరే సమయంలో అటువైపు చూసిన పాపాన పోవడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకు ఉదాహరణ ఇటీవల వరుసగా జిల్లాలోని ఎపి జెన్కో థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన బూడిద పైప్‌లైన్లు దెబ్బతినడం, పంట భూములు బూడిదతో నిండిపోవడం వంటి ఘటనలు మరిచిపోక ముందే పంటపాళెం ప్రాంతంలో 3 ఎఫ్ పామాయిల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో కార్మికులు ఆ ప్రాంతంలో లేకపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. పరిశ్రమలు స్థాపించిన యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో వ్యవహరించడం, కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయకపోవడం (సేఫ్టీ ఆడిట్) సకాలంలో నిర్వహించకుండా నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడం వల్ల ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లాలోని పరిశ్రమలను సందర్శించి సేఫ్టీ ఆడిట్ చేయాలని కార్మిక కుటుంబాలు వాపోతున్నాయి. నగరంలో 16, 17, 18 తేదిల్లో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం అయ్యాయి. మొదటి రోజు నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ, అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించిన సమావేశంలో ఆల్ ఇండియా నాయకులు హాజరై కార్మికుల ఇచ్చిన సందేశాలు మంచి ఉత్తేజాన్ని నింపాయి. కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్యకుపాల్పడిన ఘటన దేశం మొత్తం భయాందోళనలకు గురి చేసింది. ఈ ఘటనపై యావత్తు ప్రజానీకం రాజకీయ పార్టీలకు అతీతంగా ఆందోళన కార్యక్రమాలు, నిరసనలు చేపట్టాయి. ఈ ఘటనపై ఉన్నత న్యాయస్థానం పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించి సుమోగా స్వీకరించి విచారణ ప్రారంభించింది. మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణ నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆయనకు స్వాగతం పలికేందుకు మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్ జైలు వద్దకు వచ్చారు.

వీక్షణం

పర్వీన్‌కు ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-కందుకూరు

సూర్య దినపత్రిక కందుకూరు నియోజకవర్గ ఆర్‌సి ఇన్‌ఛార్జి షేక్ గౌస్‌బాషా సతీమణి పర్వీన్ శనివారం కన్నుమూశారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు గొటిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం పట్టణంలోని యర్రగుంటపాలెంలో పర్వీన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. గౌస్‌బాషాను పరామర్శించి ధైర్యం చెప్పారు. పలువురు నాయకులు, జర్నలిస్టు సోదరులు కూడా నివాళు లర్పించి గౌస్ బాషాను పరామర్శించారు.

'టిఆర్ఆర్'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక బృందాన్ని గణిత అధ్యాపకులు బొప్పరాజు వెంకట కాశీరత్నం ఆహ్వానించగా కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి తల్లిదండ్రులకు మీకు బంగారు భవిష్యత్తుకు ప్రణాళిక వేసుకొని సమాజసేవలో కూడా ముందుకు రావాలన్నారు. చరిత్రలో ఒక పేజీని సొంతం చేసుకోవాలని పంతం పట్టాలని ఆ విధంగా ముందడుగు వేయాలని అధ్యాపక బందము విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు చుండూరి బాబురావు, కలగట్ల హజరత్, పరుచూరి ఉష, దాసరి శిరీష, మాధవి లక్ష్మి, సీతారావమ్మ, శివకుమారి, భాస్కరరావు, అక్రమ్ ఆసిఫ్, విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఎన్‌సిసిలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజీలో ఎన్‌సిసి యూనిట్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే "బి" సర్టిఫికెట్‌కు 24 మంది పాల్గొనగా 24మంది ఉత్తీర్ణత సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాలలో జరిగిన విఆర్ఎస్ అండ్ వైఆర్ఎస్ కళాశాల నందు జరిగిన "బి" సర్టిఫికెట్ టెస్ట్ లో శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఎన్‌సిసి కవాతు రైఫిల్ పరీక్ష, ఆబ్జెక్టివ్ పరీక్షల్లో అద్భుతమైన ప్రదర్శన కనపరచి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారిని విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి 34 ఆంధ్ర బెటాలియన్ పుష్పరాజు, హెమ్లం సింగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

భూమి పూజ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని "శ్రీ కలుగోల శాంభవిదేవి" ఆలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రోజున గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, ఊస వెంకట్రావు, మలిశెట్టి విజయలక్ష్మి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

In The Court of The IVth Addl. Motor Accident District Judge : Nellore
M.V.O.P.No. 414 / 2022

1. **Muthyalapati Parvathi** and 3 others - Claimants

Vs

1. **Podamekala Manikrishna** (Owner Motor Cycle)
2. **Abdul Kareem Adil Mohammad** (Rider of Motor Cycle) - Respondents

Notice to 1st Respondent

Podamekala Mani Krishna, Owner of Motor Cycle, S/o **Madhusudhana Rao,** Navya Pride Apartment, Vanamthopu, 3rd Street, B.V. Nagar, Near Kondayapalem Gate, Nellore City.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-09-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వై.రమేష్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు. ఎ.పి.